

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024




## ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి హాని కలిగించే చర్యలు వద్దు



*** విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త శ్రీ ఈ.ఎ.ఎస్.శర్మ ఫిర్యాదుపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

*** జీవీఎంసీ అధికారుల వివరణ కోరిన ఉప ముఖ్యమంత్రి**

శతఘ్ని న్యూస్: విశాఖపట్నంలోని ముడసర్లోవ పార్క్ పరిసరాల్లో పర్యావరణానికి హాని కలిగించే ఎలాంటి చర్యలూ చేపట్టవద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు జీవీఎంసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముడసర్లోవ పార్కులో జీవీఎంసీ కట్టడాలు చేపడితే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందంటూ విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త శ్రీ ఈ.ఎ.ఎస్. శర్మ గారు రాసిన లేఖపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించారు. నిత్యం వందలాది మంది ప్రజలు సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, జీవీఎంసీ ఆ పార్కులో భవనాల నిర్మాణానికి సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ.. ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని కోరారు. ఈ విషయమై తక్షణం స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. జీవీఎంసీ అధికారులు అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవని శ్రీ పవన్ కళ్యాణ్ కి తెలియచేశారు.

## ఈ నెల 18 నుంచి 28 వరకు జనసేన క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం



*** 10 రోజులపాటు కొనసాగనున్న నాలుగో విడత సభ్యత్వ నమోదు**

*** ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ**

*** సమష్టిగా శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పని చేద్దాం**

*** సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ లో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహా క్రతువు మరోసారి ప్రారంభం కానుంది. ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం 10 రోజులపాటు నిర్వహించేందుకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించారు. మూడు నెలల క్రితమే పార్టీ క్రియాశీలక సభ్యుల సభ్యత్వ గడువు అయిపోయినప్పటికీ ఎన్నికల సమయం కావడంతో పార్టీ శ్రేణులను గందరగోళపర్చకూడదని భావించి మూడు నెలలపాటు వర్తించే రెన్యూవల్ రుసుమును పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన సొంత నిధులతో చెల్లించారు. తాజాగా ఈ ఏడాదికి సంబంధించి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మళ్లీ ప్రారంభించనున్నారు. 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై శనివారం సాయంత్రం జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పార్టీ నాయకులు, శ్రేణులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నమోదు ప్రక్రియ విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "మనలో ఉంటూ.. మన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు మనమంతా ఉన్నామనే భరోసాను క్రియాశీలక సభ్యత్వం ఇస్తుంది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా జనసేన పార్టీ ముందుకు సాగుతోంది. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేటుతో జాతీయ స్థాయిలో చర్చించుకునేలా పార్టీ విజయం సాధించడానికి అంతా సమష్టిగా కష్టపడ్డాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లగలిగాం. వేయి మంది క్రియాశీలక సభ్యులతో మొదలైన పార్టీ ప్రస్థానం నేడు 6.47 లక్షల మంది క్రియాశీల సభ్యులతో కొనసాగుతోంది. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న క్రియాశీలక సభ్యత్వ నమోదులో 9 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలనేది లక్ష్యం. దీనికి అనుగుణంగా పార్టీ నాయకులు, నియోజక వర్గ నేతలు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలి. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యే సభ్యులను మరింత పెంచాల్సిన అవసరం ఉంది.

*** ప్రతి గ్రామం... ప్రతి వార్డులో సభ్యత్వ నమోదు ఉండాలి**

గతంలో ప్రతి నియోజకవర్గం నుంచి 15 మంది పార్టీ వాలంటీర్లకు మాత్రమే సభ్యత్వ నమోదుకు సంబంధించిన లాగిన్ ఐడీ ఇచ్చేవాళ్లం. అయితే అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు ఈ ఏడాది ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది పార్టీ వాలంటీర్లకు లాగిన్ ఐడీ ఇవ్వాలని నిర్ణయించాం. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలి. పార్టీ సభ్యత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ జరగాలి. పార్టీ సిద్ధాంతాలతో పాటు సగటు మనుషులను పార్టీకి దగ్గర చేయడానికి ఈ సభ్యత్వ నమోదు అనేది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి అనుకోని ఆపద వస్తే, వారి కుటుంబానికి బీమా సొమ్ములు స్వయంగా అందించి పార్టీ కార్యకర్తలకు మనమంతా అండగా నిలబడిన తీరు స్ఫూర్తిదాయకం. పార్టీ సభ్యత్వం కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారు ఉన్నారు. వారందరినీ పార్టీ గొడుగులోకి తీసుకురావల్సిన అవసరం ఉంది. ప్రతి గ్రామం, ప్రతి వార్డును సభ్యత్వ వాలంటీర్లు తిరిగి 10 రోజులపాటు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొవాలి. తెలంగాణలో సైతం మన పార్టీ అభిమానులు, కార్యకర్తలున్నారు. వారు కూడా సభ్యత్వ నమోదులో పాల్గొంటారు. క్షేత్రస్థాయి నాయకులు కూడా ఎప్పటికప్పుడు వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ.. చిన్నచిన్న సమస్యలు లేకుండా చూసుకోవాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా పనిచేయాలి." అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పార్టీ అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ పి.హరిప్రసాద్, పార్టీ కోశాధికారి శ్రీ ఎ.వి.రత్నం, పార్టీ ఐటీ విభాగ ఛైర్మన్ శ్రీ మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రమైన భవితవ్యం కోసం

**మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకుందాం**

కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఈనెల (జూలై) 18 నుండి ప్రారంభం ... కావున నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు మన నియోజకవర్గం పరిధిలో ఆయా గ్రామాల నుండి సభ్యత్వం నమోదు చేసుకుంటారని ఆశిస్తున్నాం..

సభ్యత్వ నమోదు చేసుకుందాము, మార్పుకు పునాది వేద్దాం.. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి.... మన నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేద్దాం..

**శతఘ్ని న్యూస్**








# విశ్వాసులకు భగవంతుని ఆశీస్సులు ఉంటాయి: బొలిశెట్టి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం క్రీస్తు మార్గంలో ఎవరు ప్రయాణిస్తారో వారికి ఆయన ఆశీస్సులు ఉంటాయని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో కరుణ రక్షణ ప్రార్థన సన్నిధిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. మంచి చేయాలనుకునే వారు దేవుడు ఉన్నాడని నమ్మాలన్నారు. హిందువులు భగవద్గీత, ముస్లింలు కురాన్, విశ్వాసులు బైబిల్ ను ఆశ్రయిస్తే ఎవరు తప్పులు చేయరన్నారు. భగవంతుని సన్నిధిలో జ్ఞానులుగా తయారు కావడానికి మందిరాలు నిర్మిస్తామన్నారు. కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బైబిల్ ఆశ్రయించి జ్ఞానులుగా తయారు కావాలని సూచించారు. బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులుగా గెలుపొందాలని ఉపవాసం ఉండి ఎంతగానో ప్రార్థించాము అని దైవజనులు వెల్లడించారు. ఆ దేవాది దేవుడు క్రీస్తు ప్రార్థన ఆలకించి మా నియోజకవర్గానికి మంచి నాయకుడిని దయచేసి నందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి దైవజనులు ప్రార్థన చేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు మందిరం నిర్వాహకులు ఎలియేజర్, కరుణ, రాజేష్, గుండుబోగుల సురేష్, ఏపూరి సత్యనారాయణ, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్మి కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో చెత్త నుంచి సంపదను తయారు చేసే వర్మి కంపోస్ట్ యూనిట్లు గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యం, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దోపిడి కారణంగా నిర్మాణ దశలోనే ఉడిపోయిన వైనం. అందులో భాగంగా శనివారం వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సేకరించి సంపదను తయారు చేసే వర్మి కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఐదు సంవత్సరాల పరిపాలనలో రెండున్నర సంవత్సరాలపాటు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో కూడా ఎక్కడా కూడా అభివృద్ధి చేయకపోగా పంచాయతీ నిధులను మింగేసిన వైసిపి ప్రభుత్వం. దీనితోపాటు చెత్త సేకరించి ఆ చెత్త సంపదను తయారు చేసే యూనిట్లను ప్రజాధనంతో అరకొర నిర్మాణం చేసి వాటిని నడిపించలేకపోయాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత వైసిపి పార్టీకి చెందుతుంది. మా అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలలో పంచాయతీలు, పర్యావరణం అందులో భాగంగా నిజాయితీగా అభివృద్ధి చెందాలన్న పంచాయతీలకు నిధులు రావాలనా పంచాయతీలు అభివృద్ధి చెందాలన్నా పంచాయతీలలోని గ్రామాలలో ఇళ్లలో చెత్తను సేకరించి వాటిని కూడా ఆ యూనిట్లకు చేర్చే దాని నుండి సంపదను తయారుచేసి దాని ద్వారా వచ్చే ఆదాయంతో పంచాయతీ ఎన్నికలు చేసుకోవచ్చు అనేటటువంటి విషయాన్ని స్పష్టంగా నేడు తెలియజేయడం జరిగింది. అదే దిశలో గ్రామాల అభివృద్ధి, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పల్లెలు పట్టుకొమ్మలు కావాలంటే ఒక ఎన్డీఏ కొట్టకుతోను సాధ్యం కాబట్టి ఈరోజు మా అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్క విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి తీసుకున్న శాఖలన్నిటి పైన కూడా దృష్టిపెట్టి గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలని, ఏ విధంగా నిధులు సేకరించవచ్చు అనేటువంటి విషయాలను పూర్తిస్థాయిలో పరిశీలించి అడుగులు ముందుకు వేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఆయన సూచన సలహాలు మేరకు ఈరోజు సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో కూడా ఈ చెత్త సేకరించి సంపదను తయారుచేసే యూనిట్లు ఎక్కడెక్కడ ఉన్నాయి వాటిని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి వాటిని ఏ విధంగా పునరుద్ధరించాలి ఎలా అనేటువంటి విషయాలన్నీ కూడా త్వరలోనే మా అధినేతన జనసేనాని పవన్ కళ్యాణ్ తీసుకున్నటువంటి నిర్ణయాలను శిరసావహిస్తూ మా వంతు మేము కృషి చేస్తామని చెప్పే మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పినిశెట్టి మల్లికార్జున్ శ్రీహరి చెంచయ్య ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం అక్బర్ రహమాన్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పయ్యావుల శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉరవకొండ, అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసులు నివాసంలో జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతం కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని తదుపరి కార్యాచరణ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ తో పాటు ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు ఆచనాల కేశవ, విడపనకల్లు మండల అధ్యక్షుడు తలారి గోపాల్, మండల అధ్యక్షుడు కాశంశెట్టి సుధీర్, కోడేరు మండలం అధ్యక్షుడు నాగేష్, మండల నాయకులు కుమార్ అనిల్ పాల్గొన్నారు.

## మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుతాం..!



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, ఐ.పంగిడి జనసేన పార్టీ తరుపున గుర్తించిన సమస్యలను పంచాయతీ సెక్రటరీ అయిన ముత్యం త్వరితగతిన చేయించటం జరిగింది. గ్రామంలో మెట్టపై ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర చెత్తను తొలగించి పంచాయతీ సిబ్బందితో, అలాగే జేసీబీతో పరిసరాలను శుభ్రం చేయటం, అలాగే ముఠాపేట దగ్గర, జాంపేట దగ్గర చెత్తను తొలగించి, 8వ వార్డు కొత్తపేటలో కూడా వర్షంలో జేసీబితో పని చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు కొవ్వూరు మండల జనసేన ప్రధాన కార్యదర్శి అయిన పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, శ్రీమతి కొడమంచిలి నాగమణి మొదలైన వారు ఉన్నారు. గ్రామంలో ఇంకా ఉన్న సమస్యలను వారి దృష్టికి తెలియజేయగా పంచాయితీ సెక్రటరీ నిధుల కొరత ఉందని, నిధులను పంచాయతీకి వచ్చే విధంగా మీ పార్టీ తరపున పంచాయతీ రాజ్ కు నిధులు వచ్చే విధంగా కృషిచేయండి. ఐ.పంగిడిని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్ది రాష్ట్ర వ్యాప్తంగా అవార్డు వచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని చెప్పటం జరిగింది.

## మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి అనూష బృందం




శతఘ్ని న్యూస్: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని విజయవాడ జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, ఎండి ఆయాజ్, పసుపులేటి నాగకృష్ణ, కొల్లు నాగ వివేక్, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024


## పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం మండలం రుస్తుంభాద సీతారామపురం పంటపొలాలలోని డ్రెయిన్ కాలవలోని తూడు గుర్రపుడెక్క, తొలగింపు పనులకు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కొబ్బరికాయు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ పంటకాలువలను ప్రక్షాళనచేసి శివారు భూములకు కూడా సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, కలవకొలను తాతాజీ, ఆకన చంద్రశేఖర్, కొప్పాడ రవీంద్ర, వాతాడి ఉమా, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల నాగరాజు, గుబ్బల మర్రాజు, నిప్పులేటి తారకరామారావు, తిరుమణి వెంకటరాజు, వట్టిపోలు సతీష్, తోట నాని, ఓడుగు ఏసుబాబు, ఇంటి మురళి, పులి భుజంగరరావు, బెల్లంకొండ నాయుడు, అడబాల బాబు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం





శతఘ్ని న్యూస్: నరసాపురం మండలం, వేములదీవి ఈస్ట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యటించారు. వేముల దీవి తుఫాన్ రక్షిత భవనంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తొలుత జిల్లా కలెక్టర్ కు బుద్ధుని విగ్రహన్ని బహుకరించారు. అనంతరం తీర ప్రాంతంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దృష్టికి తీసుకువచ్చారు. త్రాగునీరు రోడ్లు వారి జీవన శైలిలో పలు అంశాలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో మత్స్యకారుల జీవనశైలి వారి నడవడిక పద్ధతులను తెలుసుకునేందుకే ఈ ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. మీ సమస్యలు జీవన శైలిలో ఎదుర్కొంటున్న అంశాలను వివరించాలని గ్రామ ప్రజలను కోరారు. పలువురు మత్స్యకార నాయకులు స్థానిక ప్రజలు తీర ప్రాంతంలో ఉంటున్న ప్రజలు అనుభవిస్తున్న జీవనశైలి వారు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విద్యతోనే అభివృద్ధిఅని, పిల్లలను విద్యావంతులను చేసి ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు మత్స్యకారులు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు వీలుగా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏటిగట్టు పటిష్టం, మత్స్యకారుల సమస్యలు పరిష్కారం, ఈ ప్రాంతంలో పేదరిక నిర్మూలన తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ ప్రాంతంలో డ్రైన్లు ప్రక్షాళన వాటిపై వంతెన నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు. మత్స్యశాఖ అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదిక ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సొసైటీకి నిధులు కేటాయించాలని ఎస్ హెచ్ జి ట్రైనింగ్ సెంటర్ ను మరియు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, నరసాపురం వెళ్లే రోజువారి కూలీలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, గురుకుల పాఠశాల పునరుద్ధించాలని మరియు పలు సమస్యల మీద నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత అంబారీష్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు పొత్తూరి రామరాజు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రజు చల్లారావు, తిరుమని సీత మహాలక్ష్మి, మాజీ ఎంపీపీ కొండేటి రామకృష్ణ, వసంతరావు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఉంగరాల నాగేశ్వరరావు, తిరుమని నాగేశ్వరరావు, మత్స్యకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమక్షంలో మొక్కు చెల్లింపు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యునిగా బొమ్మిడి నాయకర్ విజయం సాధించాలని ఉంగరాల గిరి, వాసు వేములదీవి వెస్ట్ గ్రామంలో ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి వారిని మొక్కుకున్నారు. శనివారం నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సమక్షంలో ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడిని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓడుగు ఏసుబాబు, కొండేటి రామకృష్ణ, వాతాడి కనకరాజు, అడ్డాల శ్రీనివాసు, ఉంగరాల నాగరాజు మరియు నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ను సందర్శించిన కలెక్టర్ మరియు ఎమ్మెల్యే





శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణంలో మొగల్తూరు రోడ్ లో ఉన్న మహిళా మార్ట్ ను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కలిసి పరిశీలించారు. మహిళా మార్ట్ ను నిర్వహిస్తున్న మహిళలతో ఆమె మాట్లాడారు రోజుకు ఎంత వ్యాపారం జరుగుచున్నది అడిగి తెలుసుకున్నారు. గతంలో స్టేట్ లెవెల్ స్కాచ్ అవార్డు సైతం అందుకున్నట్లు డ్వాక్రా మహిళలు కలెక్టర్ కు తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్య పై అంతస్తులో విఓఏలతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1994, 95 సంవత్సరంలో డ్వాక్రా గ్రూపులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి డ్వాక్రా గ్రూపులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. డ్వాక్రా గ్రూపులు అంటే డబ్బులు సేవింగ్ చేసుకోవడమే కాకుండా వారికి సమాజంలో గ్రామంలో వారి ఇంటిలో సాంఘిక సమస్యలతో కూడా పోరాడి మాట్లాడే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ మహిళా గ్రూపులు దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని మన రాష్ట్రంలో గ్రూపులకు చాలా చరిత్ర ఉందని ఆమె అన్నారు. మన రాష్ట్రం డ్వాక్రా మహిళలను ప్రపంచమంతా ప్రత్యేక దృష్టితో చూసిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. ప్రతి మహిళకు విన్నవించేది సమాజంలో జరుగుచున్న సమస్యలపై మాట్లాడాలని, మైనర్లకు వివాహాలు చేసే సందర్భాలలో పోరాడాలని ఆమె అన్నారు. సొసైటీ మన ఊరు మన సమస్యలపై అవగాహన కలిగి అభివృద్ధిపై ఆలోచించే విధంగా ఉండాలని ఆమె అన్నారు. మహిళా మార్ట్ సేల్స్ మరింత పెంచాలని ఆమె అన్నారు. ఆర్థికంగా ఎదగాలంటే అంతా తెలుసుకుని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధికి ఎప్పుడూ ఎమ్మెల్యేగా మీ అందరికీ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగటానికి ప్రభుత్వ పరంగా రుణములు అందించడానికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబారీష్, నియోజకవర్గం తెలుగుదేశం అధ్యక్షులు పొత్తూరి రామరాజు, పిడిడి ఆర్డిఏ ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, ఏపీఎంలు పి.పద్మ, సిసిలు మండల సమాఖ్య అధ్యక్షులు, విఓఏలు మరియు నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024







శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 14 జూలై 2024




## అద్దంకి సురేష్ వైద్య ఖర్చులకు తిమ్మాయపాలెం జనసేన ఎన్నారైలు 50 వేల ఆర్థిక సాయం



శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరు, ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిట్వేలి మండలం తిమ్మాయపాలెం గ్రామపంచాయతీ గట్టుమీద పల్లెకు చెందిన అద్దంకి సురేష్ వైద్య ఖర్చులకోసం తిమ్మాయపాలెంకి చెందిన కువైట్ జనసేన ఎన్నారైలు రూపాయలు 50 వేలు ఆర్థికసాయం శుక్రవారం ఉదయం గట్టుమీద పల్లెలోని సురేష్ ఇంటికి వెళ్లి అందించారు. సురేష్ అనారోగ్య పరిస్థితిని గట్టుమీద పల్లె వాసులు తిమ్మాయపాలెం జనసేన యువతతో చెప్పడంతో అక్కడ వారంతా కలిసి సురేష్ ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుతూ రూ. 50 వేలు తిమ్మాయపాలెంకి చెందిన సింగర సుబ్రహ్మణ్యం, పురం సురేష్, మోడం చిరంజీవి సాంబయ్య నరసింహా జనసేన టీం సభ్యులంతా పోగుచేసి పంపించారు. ఈ నగదును రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివప్రసాదరాజు, చెంగలరాయుడు, మాదాసు శివ, కావేరి అవినాష్, మదూరు మన్మధ, సువ్వారపు నాగేష్, పురం రమణయ్య, పురం గోపాల్, మన్నూరు వెంకటేష్, అద్దంకి మల్లికార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా.విశ్వక్సేన్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న డా.దానేటి శ్రీధర్

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నగర పరిధిలో శనివారం తోట పాలెం జంక్షన్ వద్ద విజయ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆవరణ నందు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.విశ్వక్సేన్ జన్మదిన వేడుకలలో ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్.దానేటి శ్రీధర్ పాల్గొని విశ్వక్సేన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చౌదరి బాబ్జి, జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి: గురాన అయ్యలు



శతఘ్ని న్యూస్: విజయనగరం, జూలై 18 నుండి 28 వరకు జనసేన పార్టీ చేపట్టబోయే నాల్గవ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉద్యమంలా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును చేపట్టాలన్నారు. పార్టీ జనాల్లోకి వెళ్లాలంటే క్రియాశీలక సభ్యులదే కీలకపాత్ర అన్నారు. కేవలం 500 రూపాయలు రుసుముతో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద భీమా, ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయల మెడికల్ ఖర్చులు అందించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన తెలిపారు. ఈ సదుపాయం వల్ల ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త కుటుంబానికి భరోసాగా ఉంటుందనే ఉద్దేశంతోనే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్నాల దుర్గారావు



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో జనసేన తొలి అడుగు. ఎండీఏ కూటమిలో భాగంగా జనసేనపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనసేన మీడియా హెడ్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ ని లావేరు మండల జనసేనపార్టీ ఇంచార్జి బార్నాల దుర్గారావు మంగళగిరి జనసేనపార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జె.ఎల్.తోషిని వాల్ జయంతి సందర్భంగా బి.పి మరియు షుగర్ పరీక్షలు

శతఘ్ని న్యూస్: విజయనగరం, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ ఉద్యమకారులు, పాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కీర్తిశేషులు జె.ఎల్.తోషినివాలా 94వ జయంతి వేడుకలను శనివారం ఉదయం స్థానిక 42వ డివిజన్, అయ్యన్నపేట ఎస్సి కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సభ్యులంతా తోషినివాలా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్వీన్స్ ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్ వారి సౌజన్యంతో బిపి మరియు షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ డిస్ట్రిక్ట్ 102 డిప్యూటీ గవర్నర్, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ తోషినివాలా క్రమశిక్షణకు మారుపేరని, ఉత్తరాంధ్రాలో వాకర్స్ క్లబ్బులు అభివృద్ధి చెందడానికి, క్లబ్బులు పెరగడానికి కృషిచేసిన మహనీయుడు తోషినివాలా అని, ఆయన్ను ప్రతీ ఒక్కరూ ఆదర్శముగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లోపింటి కళ్యాణ్, క్లబ్ సభ్యులు, జనసేన మరియు టిడిపి యువ నాయకులు పత్రి సాయికుమార్, జోగేష్, ఆర్. పైడిరాజు, చాణక్య, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఇవన సాంబశివ ప్రతాప్ కు అభినందనలు తెలిపిన వడ్రాణం మార్కండేయ బాబు



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ లీగల్ సెల్ చైర్మన్.. ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ సీనియర్ న్యాయవాది ఇవన సాంబశివ ప్రతాప్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ నియమితులైన సందర్భంగా వారిని హైకోర్టులోని అయన కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా అనితరసాధ్యమైన సేవలను అందించినారని అన్నారు. అయినా సేవలను గుర్తించిన పార్టీ సముచితమైన స్థానం పవన్ కళ్యాణ్ కల్పించారని మార్కండేయ బాబు తెలిపారు. ఈ సందర్భంగా జనసేనానికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీసాంబశివప్రతాప్ కు రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మరియు గుంటూరు జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, జనసేన పార్టీ గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, చేబ్రోలు మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నారిశెట్టి క్రిష్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం యల్లటూరు శ్రీనివాసరాజు




శతఘ్ని న్యూస్: రాజంపేట, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంఛార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. శనివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం, తిమ్మసముద్రం గ్రామంలో గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు వెళ్లిన యల్లటూరు శ్రీనివాస రాజు. ముందుగా స్థానిక ఆంజనేయస్వామి మరియు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యకర్తలు నాయకులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. గడచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధితోపాటు సంక్షేమం కుంటుపడిందని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ఆర్థికంగా గాడిలో పెట్టి ప్రతి ఒక్కరికి సంక్షేమం అందరూ అందించే విధంగా పరిపాలన కొనసాగుతుందని ఆయన భరోసానిచ్చారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతల రామకృష్ణ, చాంద్ బాషా, ఖాజా, రామశ్రీనివాస్, ఒంటేరు రాజా, మున్నా, రఘురామరాజు, సర్దార్, టీఎస్ వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, శ్రీనివాసులు, చంద్ర, ప్రవీణ్, బాలాజీ, తేజ, మల్లికార్జున, రామాంజులు, పెద్ద పుల్లయ్య, అభి, సరస్వతి, వనజ, వరలక్ష్మి, సుబ్బరాయుడు మరియు రాజంపేట నాయకులు మాజీ జడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పత్తి నారాయణ, గాజుల కుళాయప్ప, నారదాసు రామచంద్ర, మౌళ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన డా.దాసరి సూర్య ప్రకాష్

శతఘ్ని న్యూస్: ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా.దాసరి సూర్య ప్రకాష్ సీతమ్మధార స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. వీరితోపాటు యూనివర్సిటీ యాజమాన్యం మరియు సబ్బవరం మండలం ముఖ్యనాయకులు కలవడం జరిగినది.




## పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన 85వ వార్డు కార్పొరేటర్



శతఘ్ని న్యూస్: ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని జీవీఎంసీ 85వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి శ్రీ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ సీతమ్మధార స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి వార్డులో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేసారు.

## పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు

శతఘ్ని న్యూస్: పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు సీతమ్మధార స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు.




## సుగవాసి ప్రసాద్ బాబుని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాయచోటిలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుగివాసి ప్రసాద్ బాబుని వారి కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు. రాజకీయలపై చర్చించుకున్న ఇరువురు నేతలు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, చింతల రామకృష్ణ, నారదాసు రామచంద్ర, మౌళ, పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన బోడపాటి శివదత్




శతఘ్ని న్యూస్: ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుని శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## 12వ వార్డ్ మహిళా ఆధారిత కుటుంబానికి జనసేన నాయకుల సహాయం

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పూర్తితో పార్వతీపురం శాసనసభ్యులు బోనేల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు పార్వతీపురం పట్టణం 12వ వార్డ్ కు చెందిన బెహర సురేష్ కుటుంబానికి జనసేనపార్టీ అండగా నిలిచింది. రెండు నెలల క్రితం బెహర సురేష్ అనారోగ్యం కారణంగా చనిపోయారు. ఆయనకి భార్య తులసి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ పిల్లలికి తల్లె ఆధారమై సొంత ఇల్లు కూడా లేకుండా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం 12వ వార్డ్ జనసేన నాయకులు రెడ్డి నాగరాజు, వహబ్ ఇరువురు ఈ విషయాన్ని పార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, సిరిపురపు గౌరీ, మనెపల్లి ప్రవీణ్, భమిడిపాటి చైతన్య, కడగల శ్యాంసుందర్, యాసిన్ బాబా, బ్రమ్మాజీ, ఎడ్ల నరేష్, గణేష్ దృష్టికి తీసుకొని రావడంతో వారికి సహాయకరంగా ఉంటుందని నిత్యావసర సరుకులు, గ్యాస్ బండ, కొంత నగదు జనసేన పార్టీ తరుపున ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకొని వెళ్ళామనని, అలాగే వారికి ఏ అవసరం వచ్చినా, ప్రభుత్వం తరుపున ఏ సహాయం కావాలన్న మీకు అండగా ఉంటాం అని మాటిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024


## సమస్యలను పరిష్కారించాలని రెడ్డి అప్పల నాయుడుని కోరిన 12 వ డివిజన్ ప్రజలు




శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని స్థానిక 12 డివిజన్లో సుమారు 80 సంవత్సరాలు పైబడి నివాసముంటున్న ఓంకార విశ్వేశ్వర శ్రీ మార్కండేయ స్వామి వారి దేవస్థానానికి చెందిన ఎండోమెంట్ భూమిలో 64 ఇళ్ళకు ఎటువంటి పట్టాలు లేకపోయినందున, అలాగే ఈ ప్రాంతంలో ఉన్న 9 సందుల్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురికి కాలువ నిర్మాణాలను చేపట్టాలని స్థానికంగా ఉన్న ప్రజలు శనివారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడుని పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. డాక్టర్ రాజశేఖర్ మున్సిపల్ స్కూల్, గోరీల దొడ్డులో ఖాళీ స్థలంలో చెత్త విపరీతంగా పేరుకుపోయి వర్షాలు పడిన సమయంలో నీరు నిల్వ ఉండడం వలన పాములు, దోమల బెడద విపరీతంగా ఉందని, ఈ స్థలంలో ఆహ్లాదకరమైన పార్కు నిర్మాణం మరియు స్థానికంగా నివసిస్తున్న వారికి వ్యాయామశాల నిర్మాణం జరిపించాలని రెడ్డి అప్పల నాయుడుని వారు కోరారు. అలాగే 12 డివిజన్ పరిధిలో కొన్నిచోట్ల గుంతలమయంతో ఉన్న రోడ్లను, అలాగే చిన్నపాటి వర్షానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బ్లాక్లో ఏర్పడి ఆ మురికి నీరు రోడ్లపై పొంగిపొర్లుతుంది దీని కారణంగా త్రాగునీరు, కలుషితమై డెంగ్యూ, మలేరియా వంటి రోగాలకు ఇక్కడి ప్రజలు గురవుతున్నారు. ఏలూరులో వచ్చిన వింత వ్యాధి తీవ్రత 12 డివిజన్ నుంచే అత్యధికంగా వింతవ్యాధికి ప్రజలు గురయ్యాయని, పారిశుద్ధ్య కార్మికుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువ శుభ్రపరచడంలో అలాగే అందు నుంచి తీసిన చెత్తను తొలగించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని ఈ విధంగా వినతి పత్రాన్ని అందజేసి మా యొక్క విన్నపాన్ని ప్రత్యేక దృష్టి సారించి మాకు కలిగిన సమస్యలను పరిష్కరిస్తారని వారు రెడ్డి అప్పలనాయుడుని కోరారు. దీనిపై వారు రెడ్డి అప్పల నాయుడు సానుకూలంగా స్పందించి స్థానికంగా ఉన్న 12వ డివిజన్లో ఉన్న వార్డులోకి వచ్చి నేరుగా అక్కడి స్థానిక సమస్యల మీద అవగాహన చేసుకుని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని స్థానిక ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన ఓబిలిశెట్టి శ్రవణ్ గుప్తా మరియు కంభంపాటి రామ్మోహన్



శతఘ్ని న్యూస్: ఏలూరు, స్థానిక 10 వ డివిజన్ అగ్రహారంలోని హాయ్ హోటల్ దగ్గర నుండి గాంధీ స్కూల్, మున్సిపల్ ఆఫీస్ వరకు జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా సమక్షంలో జనసేన 10వ డివిజన్ ఇంచార్జ్ కంభంపాటి రామ్మోహన్ రావు డ్రైనేజీ పరిస్థితులను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరితగతిన పూడికలు తీయించాలని కోరగా వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బందులు ఆ డ్రైనేజీలోని పూడికను, రోడ్డు మీద నిలిచిపోయిన నీళ్ళను దగ్గరుండి తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకట రమణ (బాబు), కె.పవన్, వెన్నవల్లి ప్రసాద్, సుధాబత్తుల హరీష్ పడాల రాజు, కోల శివ తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కిరణ్ రామిశెట్టి



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కాంఫ్లిక్ట్ మేనేజ్మెంట్ నాయకులు వేములపాటి అజయ్ కుమార్ ని జనసేన పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ రామిశెట్టి శనివారం జనసేన పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు.

## వైభవంగా సహస్రగళ హనుమాన్ చాలీసా పారాయణం





శతఘ్ని న్యూస్: విశాఖ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి201ఏ ఆధ్వర్యంలో సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో శనివారం ఉదయం వైభవంగా సహస్రగళ హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ సిద్ధ సూర్యప్రకాష్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు తమ క్లబ్బు ఎన్నో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతూ ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజుతో పాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు మండలం, ఐ.పంగిడి గ్రామంలో ఉన్న కొత్త చెరువు గట్టు మీద ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్ స్కీములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు చౌటిపల్లి సాంబశివరావు(శివ), మండల ఉపాధ్యక్షుడు విరమల్ల నారాయుడు, లారీ ఓనర్ అధ్యక్షులు రాచురి శ్రీనివాస్, జనసేన పార్టీ గ్రామ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బారావు మరియు ఉపాధి హామీ పథకం కార్మికులు అందరు కలిసి పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పూరందేశ్వరి, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావులకు, ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణం మండపం పనుల పర్యవేక్షణ



శతఘ్ని న్యూస్: విశాఖ, 32 వ వార్డు ప్రజల అవసరాల కోసం చలవ తోట అల్లిపురం ప్రాంతంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విజ్ఞప్తి అని అలాగే తన ఆకాంక్ష కూడా అని చెప్పారు. సుమారు 92 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో ఈ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. మండపం పనులు కూడా వేగవంతం అయ్యాయని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024







## బారీవర్షంలో సైతం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం




శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణెదల పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, నాటి జిల్లా జనసేన అధ్యక్షులు మరియు నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి & సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. 65వ వారం కూడా శనివారంనాడు బారీ వర్షంలో సైతం అన్నం, వంటలు వండని స్థితిలో కాయగూరల పలావు, ఉల్లి చట్నీ, మంచీనీరు సదుపాయంను రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 700 మందికి అన్నపానీయం సదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తిశ్రీను తదితరులు ఆహరపానీయ వడనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు భోజన వసతి కల్పించడంలో 103వ వారం కూడా స్వచ్ఛందంగా సేవలు అందిస్తూన్న వారిని సాయిప్రియసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు&జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణిలో అభినందించారు.

## జనసేన పార్టీని ఆశ్రయించిన బాధితులు




శతఘ్ని న్యూస్: హుసాన్బాద్, చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దుస్స భారతి వారి కుటుంబ సభ్యులు కలిసి జనసేన పార్టీని ఆశ్రయించారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. భాదితురాలు మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన దుస్స గౌరీ శంకర్ తమ పొలాన్ని దున్ననీయకుండా అడ్డుపడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబాన్ని నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. మాకు ఎవరూ సహకరించకుండా ట్రాక్టర్ అసోసియేషన్ లో మెసేజ్ లు పెడుతూ, ఫోనులు చేస్తూ ఈ పొలం నాది ఎవరూ దున్నడానికి వీలు లేదంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. పోలీస్ స్టేషన్లో పలుమార్లు కంప్లైంట్ ఇచ్చినా రాజకీయ నాయకుల అండదండలతో మమ్మల్ని పట్టించుకోవడంలేదు, మా కంప్లైంట్ తీసుకోవడం లేదన్నారు. మీరే మా కుటుంబానికి న్యాయం చేయాలని బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ మీ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## పాములకి అడ్డాగా మారిన గొల్లవిల్లి జిల్లా పరిషత్ హైస్కూల్..!



శతఘ్ని న్యూస్: అమలాపురం, గొల్లవిల్లి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ ఒకప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అత్యధిక విద్యార్థులను కలిగి ఉండేది. ఈ హైస్కూల్లో విశాలమైన ఆటస్థలం కలిగి ఉంది. ఈ హైస్కూల్లో చదివిన చాలామంది విద్యార్థినివిద్యార్థులు ఇప్పుడు అత్యున్నతమైన స్థానంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోమ్ మినిస్టర్ నిమ్మకాయల చినరాజప్ప ఇదే హైస్కూల్లో విద్యను అభ్యసించి ఉన్నారు. అటువంటి హైస్కూల్లో ఇప్పుడు స్కూల్ చుట్టూ బలమైన మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉండటం వల్ల విషపూరితమైన పాములు తరగతి గదిలోకి వచ్చుచున్నాయి. 800 మంది పైచిలుకు విద్యార్థిని విద్యార్థులను కలిగి ఉన్న ఈ హైస్కూల్లో తరగతి గదులను శుభ్రం చేయుటకు ఆయాలు కూడా లేరు. ప్రతి తరగతి గదిని ఆ తరగతికి చెందిన విద్యార్థులు శుభ్రం చేసుకుంటున్నారు. ఈ పరిస్థితి చూసి విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. హైస్కూల్ కి సంబంధించిన విద్యా కమిటీ సభ్యులను జనసేన కార్యకర్తలు మారిశెట్టి నాని, కంచుమర్తి సురేష్, మంచెం బాలకృష్ణ స్కూల్ పరిస్థితి గురించి ప్రశ్నించారు. స్కూల్ కమిటీ సభ్యులను, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాణిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజల హైస్కూల్ కి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

## ఎమ్మెల్యే దృష్టికి జూనియర్ కాలేజ్ నిర్మాణ సమస్య



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, దేవీపట్నం మండలంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి దేవీపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు జూనియర్ కాలేజ్ నిర్మాణ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. గత కొంత కాలంగా దేవీపట్నం జూనియర్ కాలేజ్ విద్యార్థులు సొంత కాలేజీ భవనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని తెలిపారు. కాలేజీ భవనం సాంక్షన్ అయ్యి ఐదు సంవత్సరాలవుతున్నా సరే నిర్మాణం చేపట్టకపోవడంపై తీవ్రంగా మండిపడ్డ ఎమ్మెల్యే. కాలేజీ భవనం నిర్మాణం కి శాంక్షన్ అయిన డబ్బు అక్షరాల (1,07,64,316) కోటి ఏడు లక్షల అరవైనాలుగువేల మూడువందల పదహారు రూపాయలు. కాలేజీ సమస్యలపై అప్పటి ప్రభుత్వ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిపై పలుమార్లు ఒత్తిడి తెచ్చినా నోరుమీదపలేదని, స్థలం కేటాయించడం జరిగిందని అతి త్వరలోనే భవన నిర్మాణం చేపడతామని తూతూ మంత్రంగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి. సొంత కాలేజీ భవనం లేకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు సైతం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్ విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.

## కార్తీక్ చొరవ అభినందనీయం




శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా వీరఘట్టం మండలం చెందిన సోషల్ మీడియా ఆక్టివ్ పర్సన్ వారాడ కార్తీక్ చూపిన చొరవ అభినందించదగ్గ విషయమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ అన్నారు అత్యవసరమై ఒకరికి వ్యక్తికి బ్లడ్ అవసరం కావడంతో ఈ విషయంపై స్పందించిన కార్తీక్ తన యూట్యూబ్ ఛానల్ లోనూ వాట్సాప్ స్టేటస్ మెసేజ్ ఫార్వర్డ్ చేయడంతో పాటు బ్లడ్ డోనర్స్ ను కలిసి బ్లడ్ అందేలా చొరవ చూపారని అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు కార్తీక్ ను అభినందించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తాను పెట్టిన బ్లడ్ డొనేషన్ పోస్ట్ పై ముందుకు వచ్చి స్పందించిన కురుపాం మండల గ్రామానికి చెందిన అజ్జాడా ప్రసాదరావు, అలాగే వీరఘట్టం మండలం జడ్పీ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్లో పిఈటీగా పనిచేస్తున్న పద్మరాజు మాస్టర్ కు పార్వతీపురం లోకల్ గా ఏమైనా బ్లడ్ డొనేషన్ కావాలంటే ఏర్పాటు చేస్తున్న బోటు రామకృష్ణకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024







## మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలి

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం, మొగల్తూరు రోడ్డులో ఎస్ హెచ్ జిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఎంసియును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కలసి పరిశీలించారు. రోజుకు ఎన్ని లీటర్లు పాలు వస్తున్నాయి, రైతులకు లీటరుకు ఎంత ధర ఇస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అధికారులు, మిల్క్ సెక్రటరీలు, బిఎంసియుల నిర్వాహకులు కలిసికట్టుగా పనిచేసి వ్యాపారం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, టిడిపి ఇంచార్జి పోత్తూరి రామరాజు, ఆర్డీవో అచ్యుత అంబారీష్ పి.డి.ఆర్.డి.ఏ.ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, మిల్క్ సెక్రటరీలు, బిఎంసీయుల నిర్వాహకులు మరియు నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు కార్యకర్తలు వవీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన నగర కమిషనర్...! మేయర్..!



**నగరంలో పారిశుధ్యం క్షీణంచటంతో నగర కమీషనర్, మేయర్లపై నిప్పులు చెరిగిన జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

శతఘ్ని న్యూస్: గుంటూరు, నగరపాలక సంస్థ అసమర్ధ పాలకుల చేతిలో చిక్కి కున్నారిల్లుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడ చూసినా పారిశుధ్యం లోపించటంతో ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నా నగర కమీషనర్ కి కానీ, మేయర్ కి కానీ చీమకుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. శనివారం ఆయన జనసేన, టీడీపీ నాయకులతో కలిసి శ్రీనివాసరావుతోట, కేవీపీ కాలనీతో పాటూ పలు ప్రాంతాల్లో పర్యటించారు. వెహికల్ షెడ్డులో పాడైపోయిన ట్రాక్టర్లను, ఈ ఆటోలను పరిశీలించారు. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వస్తుందని, వాన పడటంతో దోమలూ, ఈగలూ విజృంభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా క్షీణించిన పారిశుధ్యంతో ప్రజలు ప్రాణాంతకమైన డెంగ్యూ , మలేరియా వంటి వ్యాధులతో పోరాడుతుంటే కమీషనర్, మేయర్ ఏసీ కార్లలో తిరుగుతూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్క నిముషం చెత్త కుప్పల దగ్గర ఉంటే ప్రజల బాధలు అర్ధమతాయని, ఏసీ గదులు దాటి వారు ప్రజలు మధ్యకు రావాలని కోరారు. పది లక్షల మంది జనాభా ఉన్న నగరానికి పది చెత్త ట్రాక్టర్లు కూడా సరిగ్గా పనిచేయటం లేదని విమర్శించారు. 57 డివిజన్ల నుంచి చెత్త సేకరణకు కనీసంగా ఉండాల్సిన స్థాయిలో ట్రాక్టర్లు, ఆటోలు లేకపోతే వాటిని సమకూర్చుకోవటంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్ధం కావటంలేదన్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, చివరికి చెత్త పన్నులు కూడా ముక్కుపిండి వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకు అదే స్థాయిలో మౌలిక వసతులు కూడా కల్పించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. చివరికి రక్షిత మంచినీరు కూడా అందించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ పాలకులు ఉండటం దురదృష్టకరమన్నారు. నగరంలో అనేక చోట్ల మంచినీరు రంగు మారి వస్తున్నాయని, వాసనతో కూడిన నీరు సరఫరా అవుతుందని ప్రజలు మొత్తుకుంటున్నా వినేవారు లేరని ధ్వజమెత్తారు. పరిపాలన చేతకాకపోతే స్వచ్ఛందంగా రాజీనామాలు చేయాలని, ప్రజల జీవితాలతో మాత్రం చెలగాటమాడొద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని, అదే క్రమంలో చెత్త సేకరణకు కావాల్సిన ట్రాక్టర్లను, తగిన సిబ్బందిని నగరపాలక సంస్థ పాలకులు సమకూర్చుకోవాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థకు మంచిపేరు ఉందని దానిని మీ అలక్ష్యంతో చెడకొట్టవద్దని ఆళ్ళ హరి హితవు పలికారు. ఆళ్ళ హరితో పాటూ జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్, చెన్నం శ్రీకాంత్, గద్దం రోశయ్య, ఫణి, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ నన్నే, సయ్యద్ చాంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ దంత వైద్య కళాశాలలో డిజిటల్ గైడెడ్ ఇంప్లాంట్ సర్జరీ

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం కిమ్స్ దంత వైద్య కళాశాలలో ఈ నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు అత్యాధునిక డిజిటల్ గైడెడ్ ఇంప్లాంట్ సర్జరీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృత్రిమ పళ్ళు అమర్చడానికి అత్యాధునిక టెక్నాలజీ విధానం ఎలా ఉపయోగపడుతుందో, ఏ విధంగా మనం పళ్ళను అందంగా అమర్చుకోవచ్చో డా.విశాల్ సింగ్  మరియు డా.జగత్ రెడ్డి, దంత వైద్యులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లైవ్ సర్జికల్ డెమో మరియు హాండ్స్ ఆన్ కార్యక్రమం రెండు రోజుల పాటు విజయవంతంగా  జరిగింది. డా.విశాల్ సింగ్ వారి దంత వైద్య అనుభవాలను అందరితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ, ఎం.డి కె. రవి కిరణ్ వర్మ , జాయింట్ ఎం.డి కె.పవిత్ర, డైరెక్టర్ రాజా శ్యామల, కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య, కిమ్స్ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శివ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 150  మంది దంత వైద్యులు వివిధ ప్రదేశాల నుండి ఇక్కడికి వచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మాక్సిల్లో ఫేషియల్ ప్రోస్తోడోంటిక్స్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించారు.



## ఈదరాడ పంచాయతిలో ఘనంగా జరిగిన ఎమ్.ఎల్.ఏ దేవ జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, మామిడికుదురు మండలం, ఈదరాడ గ్రామపంచాయతీలో రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భముగా గ్రామాపంచాయతీలో ఎన్.డి.ఏ కూటమి సభ్యుల మధ్య జై దేవ..జై దేవ.. నినాదాల మధ్య కేక్ కట్ చేశారు. ఎమ్.ఎల్.ఏ దేవకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కారూక్రమంలో గ్రామ సర్పంచ్ చుట్టుగుళ్ళ లక్ష్మి రమేష్ బాబు, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చిక్కం రాంబాబు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొంతు సుధాకర్, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు నాగముత్యం, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరత్నం, యెరుబండి చిన్ని, గుర్లింక గంగాదర్, చుట్టుగుల్ల బుజ్జి బాబు, వై.రంగారావు, సాధనాల సుబ్బారావు, ఆకుల దొరబాబు, వై.కృష్ణ, వై.మణికంఠ మరియు జనసేన, టిడిపి, బిజెపి, మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి తూర్పులో ఎస్.పిల బదిలీ




శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు జిల్లాల ఎస్పీలు బదిలీ అయ్యారు. తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం) ఎస్.పిగా డి.నరసింహ కిషోర్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా బొడ్డేపల్లి కృష్ణరావు, కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పటేల్ నియమితులయ్యారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 జూలై 2024


## తల్లికి వందనంతో విద్యార్థుల డ్రాపౌట్స్ నివారణ: తూర్పు ఎమెల్యే నసీర్ అహ్మద్



శతఘ్ని న్యూస్: గుంటూరు, ఎన్డీయే ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తల్లికి వందనం కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్స్ నివారణ సాధ్యమౌతోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమెల్యే నసిర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం శ్రీ గురు కృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సంగడిగుంట మంత్రి బజార్ లోని ప్రభుత్వ ఉర్దూ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమెల్యే నసిర్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలు వెలకట్ట లేనివన్నారు. గురుక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ గత 14 ఏళ్లుగా నగరంలోని వివిధ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ప్రతి ఏటా ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత విద్యా వ్యవస్థకు మహర్దశ పట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఆయన బాటలు వేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫారాలు, పుస్తకాలు, బెల్ట్, బూట్లు తదితర అవసరమైన వస్తువులు అందజేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో నిలిచిపోయిన విదేశీ విద్యా విధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవడం శుభపరిణామనన్నారు. జనసేనపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాటాడుతూ గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలు పెరిగే విధంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఎమెల్యేని కోరారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు కొత్తకోటి ప్రసాద్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు శిఖా బాలు, 13వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బుజ్జి, టీడీపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరీముల్లా, స్థానిక టీడీపీ నేతలు లక్ష్మణ్ రావు, మీరా, పవన్ కుమార్, కంచర్ల వెంకటేష్, జనసేనపార్టీ నేతలు పసుపులేటి నరేష్, యడ్ల రాధిక, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పోలవరం, తూర్పుగోదావరి, కడియం మండలం, కడియపు సావరం గ్రామ సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని జంగారెడ్డిగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి, ఫోటోఫ్రేమ్ అందజేశారు.

## బెక్కం జనార్ధన్ కి పితృవియోగం




శతఘ్ని న్యూస్: జగిత్యాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ తండ్రి అకాల మరణం చెందడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పరామర్శించడం జరిగింది.

## అవకతవకలు వచ్చినా సహించేది లేదు: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, బర్రింకలపాడులో ఏ.పి.టి.డబ్ల్యు. ఆర్ స్కూల్మరియు కాలేజీని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్యే క్లాస్ రూమ్లు, వంటశాలను పరిశీలించి, భోజనం చేశారు. అన్నం సరిగా ఉడికించాలని, మెనూ ప్రకారం అన్నం పెట్టాలని, ఏవైనా అవకతవకలు వచ్చినా సహించేది లేదని, చాలా జాగ్రత్తగా పని చేయాలని, నెక్స్ట్ విజిట్ వచ్చినప్పుడు ఇలా ఉంటే సివియర్ యాక్షన్ ఉంటుంది అని టీచర్స్ ని హెచ్చరించారు.






## చీరాల నియోజకవర్గ కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా జెట్టి పవన్ కుమార్



శతఘ్ని న్యూస్: చీరాల, కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా చీరాల నియోజకవర్గం,వేటపాలెం మండలానికి చెందిన జెట్టి పవన్ కుమార్ నియమితులయ్యారు, ఈ మేరకు రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి .జాతీయ అధ్యక్షులు కాళిశెట్టి రోసేశ్వరావు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి ఫణి కుమార్ నియామక ఉత్తర్వులు పంపించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు కాళిశెట్టి రోసేశ్వరావు నాయుడు మరియు రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి ఫణి కుమార్ లకు కృజ్ఞతలు తెలిపారు అలాగే కమ్యూనిటీకి సంబంధించి ప్రతి కార్యక్రమాల్లో పాల్గొంటూ, వంగవీటి మోహన రంగా, పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం మరియు కాపు హక్కుల కోసం నిస్వార్ధంగా పని చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాపు పెద్దలు అభినందనలు తెలిపారు .